# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

తేది. 23-06-2026

సర్క్యులర్ నెం.07/2026

డియర్ కామ్రేడ్స్.

తేది. 05-06-2026న ఎ.యు.ఎ.బి.సమావేశం జరిగింది. దీనిలో 3వ వేజ్ రివిజన్ సాధించుటకు చేపట్టాల్సిన చర్యల గూర్చి చాలా వివరంగా చర్చించినారు. ఆ తర్వాత తేది. 09-06-2026న జాయింట్ సెక్రటరీ (డాట్) గారిని కలిసి సుదీర్ఘంగా చర్చించినారు. ఆ తర్వాత అడిషనల్ సెక్రటరీ (డాట్) మరియు మన సి.యం.డి. గారిని కూడా కలిసి చర్చించాల్సి వుంది. ఏదేమైనా చర్చలలో కొంత పురోగతి ఉన్నది. కావున మంచి జరగగలదని ఆశిద్దాం.

2) ఇది వరకు నిర్ణయించిన ప్రకారం సంచార్ భవన్ మార్చ్ కార్యక్రమమును ప్రస్తుతానికి వాయిదా వేశారు. పరిస్థితులను బట్టి తిరిగి కార్యక్రమము నిర్ణయించబడును. వివరాలు తరువాత తెలియజేయగలము.

3) ఎట్టకేలకు ఐ.డి.ఎ. సమస్య పరిష్కారమైనది. కానీ ఈ మధ్యలో తేది. 02-06-2026న పెర్క్స్ మరియు అలవెన్స్‌ల గురించి ఒక కమిటీని ఏర్పర్చారు. దానికి శ్రీ ఎస్.పి. సింగ్ గారు, చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ముఖ్యంగా వారు అలవెన్స్‌లతో కలుపుకొని ఐ.డి.ఎ.కు సంబంధించిన వాటిపై కూడా చర్చిస్తామని తెలియజేశారు. ఇది చాలా విడ్డూరమైనది. ఎందుకంటే మనము చేసుకున్న వేజ్ రివిజన్ అగ్రిమెంట్‌లో ఈ సమస్యను కూడా లేవనెత్తాము. దానికి వారు సమాధానము చెబుతూ వేజ్ రివిజన్ జరిగిన తేదీ నుండి అలవెన్సులు కూడా మారుతాయని చెప్పారు. కానీ తేది. 02-06-2026 నాటి ఉత్తర్వులు లేనిపోని సమస్యలను తెచ్చిపెడుతుంది. కావున దీనిని గురించి జాగ్రత్తపడాల్సిన అవసరం ఉంది.

4) బి.ఎస్.ఎన్.ఎల్.లో తేది. 05-06-2026న సబాటికల్ స్కీం 2026 పై ఆర్డర్లు వచ్చినవి. అంటే ఇది స్వచ్ఛందంగా అప్లైయి చేయడానికి మార్గం సుగమనం అయ్యింది. దీనికి ఉద్యోగులు 10 సం॥ల సర్వీసు ఉన్నవారు అర్హులు. మరియు 58 సం॥ల తర్వాత అప్లైయి చేయడానికి వీలులేదు. సబాటికల్ లీవులో వెళ్ళిన వారికి సర్వీస్ బ్రేక్ కాదు. కానీ వారి లీవులో వున్న పీరియడ్‌లో ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు రావు. ఇది వాడుకోదలచుకున్న వారు 45 రోజుల ముందు అప్లైయి చేయాలి. ఇది పూర్తిగా వ్యక్తిగత సమస్యలున్న వారు అప్లైయి చేస్తే లాభం వుంటుంది. ముఖ్యంగా పై చదువులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. మరియు కుటుంబంలో ఇబ్బందులు వున్నవారు కూడా సబాటికల్‌ను లీవు వాడుకోవచ్చును. లీవులో వున్న పీరియడ్‌కు సాలరీ రాదు గుర్తించాలి. ఇంకా వివరాలు మీరు తేది.02-06-2026న వచ్చిన ఆర్డర్‌ను పరిశీలించగలరు.

5) ఇదివరకు మనకు సి.జి.ఎం.గా నున్న జి. రత్నకుమార్ గారు బదిలీపై బెంగుళూరు వెళ్ళినారు. ఇప్పుడు మన రాష్ట్రానికి శ్రీ ఆర్.వి.ఎస్.ఎస్. రామాంజనేయులు గారు తాత్కాలికంగా సి.జి.ఎం.గా నియమించబడ్డారు. ఈ మధ్యలో మన జి.ఎం.(హెచ్.ఆర్.) గారు కూడా సెలవులో అమెరికా వెళ్ళినారు. సమస్యలు అధికారులతో చర్చిస్తున్నాము. కానీ ఫలితం కనబడడం లేదు. ఇది విచారకరం, అర్థం చేసుకోగలరని మనవి.

6) రాష్ట్రంలో జరిగిన ట్రాన్స్‌ఫర్ల గురించి నోటీసు ఇచ్చియున్నాము. కానీ పై పరిస్థితి వలన మనము ఆందోళనలో వెళ్ళలేక పోయాము. దీనికి చింతిస్తున్నాను. సమస్య జటిలంగా మరియు న్యాయంగా వున్నా ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడినది. దీన్ని అర్థం చేసుకోగలరని మనవి. కావున సాధ్యమైనంత వరకు జిల్లా కార్యదర్శులతో మాట్లాడి చేయాల్సిన ఆందోళన కార్యక్రమం ప్రస్తుతం వాయిదా వేశాము. ట్రాన్స్‌ఫర్ పాలసీపై కార్పోరేట్ ఆఫీస్ ఇంత వరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. దీని వలన కొన్ని జిల్లాలలోని అధికారులు పాత పద్ధతి ప్రకారంగా గుర్తింపు కలిగిన యూనియన్లతో మాట్లాడి సమస్య లేకుండా చేస్తున్నారు. కానీ కొందరు అధికారులు వింత దోరణులు అవలంభిస్తూ ఉద్యోగులను ఆందోళనలకు గురి చేస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదు. ఈ విషయాలను మీరందరూ అవగాహన చేసుకుంటారని అనుకుంటున్నాను. ఈ విషయాన్ని పై అధికారులకు కూడా చెప్పాము.

7) కా॥ ఎం. లింగారెడ్డి, జె.ఇ.ఖమ్మం గారు సర్కిల్ యూనియన్‌కు రూ. 5 వేలు విరాళంగా ఇచ్చారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

8) బి.ఎస్.ఎన్.ఎల్.లో త్వరలో ఎన్నికల గంటలు మ్రోగనున్నాయని తెలుస్తుంది. లేబర్ కమీషనర్ నుండి ఈ విషయంపై కార్పోరేట్ ఆఫీసుకు సమాచారం అందింది. అయినా మన గుర్తింపు, తేది. 16-07-2026 వరకు వుంటుంది. కావున దానికి ముందైనా లేక చివరి సమయంలో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగలదని సూఛాయగా తెలిసింది. కావున మనమందరము బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న పరిస్థితులను అందరికీ తెలియజేయాలి. మరియు వేజ్ రివిజన్‌పై వాస్తవాలు చెప్పాలి. ఎంతసేపు ఎవరేం చేసినారని నిందించకుండా మనము మన విధిని నిర్వహించుదాం. దానికి మీరందరు ఎల్లవేళలా సన్నద్ధులై వుండాలని కోరుతున్నాను. లేబర్ కోడ్‌లలోని వివరాలు ఇంకా తెలియరాలేదు. అది వస్తే పరిస్థితి ఎలా వుంటుందో అప్పుడు ఆలోచిద్దాం. కావున రాబోయే ఎన్నికలకు మనమందరం కలిసి పనిచేసి ఎన్.ఎఫ్.టి.ఇ.ని గౌరవమైన స్థానంలో ఉంచుదాం. కావున చిన్న చిన్న విషయాలలో పరువు మర్యాదల గురించి వాదనలకు పోకుండా వాస్తవాలు చెప్పండి అని పిలుపునిస్తున్నాను.

9) సర్కిల్ కార్యవర్గ సమావేశము సూచన ప్రకారము తేది. 20-06-2026న టెలికం హౌస్ కమిటీ సమావేశము ఏర్పాటు చేయడమైనది. దీనికి హైదరాబాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శులు మాత్రమే హాజరైనారు. కావున సుదీర్ఘంగా చర్చించిన తరువాత జూలైలో మరో సారి చివరి సమావేశము నిర్వహించి టెలికం హౌస్ యొక్క పరిస్థితిపై నిర్ణయం తీసుకోబడును. కావున కమిటీ మెంబర్లు విధిగా సమావేశానికి హాజరై తమ యొక్క అభిప్రాయాలు చెప్పాలని కోరుచున్నాను. లేనిచో సర్కిల్ అధ్యక్షులతో మాట్లాడి నిర్ణయం తీసుకోబడును. కావున దీనిని పరిగణలోనికి తీసుకోవాలని విజ్ఞప్తి . సమావేశ తేదీలు జూలై మొదటి వారంలో తెలియజేయగలను.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు,

(సంతకం)

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.**